# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) సోమవారం 05 ఆగస్టు 2024 పేజీలు : 12    Digital Edition


## తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటకప్రదేశాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటకప్రదేశాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందుకే క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. టూరిజం స్టడీ టూర్లో భాగంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని సరళ సాగర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను, కురుమూర్తి ఆలయాన్ని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందంతో కలిసి మంత్రి సందర్శించారు. అనేక అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఆసియాలోనే రెండో ఆటోమేటిక్ సైఫాన్ వ్యవస్థ కలిగిన సరళాసాగర్తో పాటు కోయిల్ సాగర్, కురుమూర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మూడు కోట్లు ఇస్తామని మంత్రి తెలిపారు.

## ఐఐటీ విద్యార్థి కలను నెరవేర్చిన నారా లోకేష్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

లక్నో ఐఐటీ లో చదవాలన్న ఓ పేద విద్యార్థి కలను ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. లక్నో ఐఐటీలో కోర్సు ఫీజు రూ. 4లక్షలు ఉందని, అంత ఖర్చు భరించే స్థితిలో తల్లిదండ్రులు లేరని ఎక్స్(ట్విటర్) వేదికగా లోకేశ్కు విద్యార్థి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి ఫీజు విషయం తాను చూసుకుంటానని చదువుపై దృష్టి పెట్టాలంటూ రీట్వీట్ చేశారు



## ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై మాజీ సీఎం, బీజేపీ నేత నల్లారి కిరణ్కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడారని, కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీతో అధికారం కట్టబెట్టారని గుర్తుచేశారు.



## ఒక్క ఫోన్ కాల్తో రంగంలోకి ఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఒక్క ఫోన్ కాల్... ఆ ఒక్క ఫోన్ కాల్తో ప్రకాశం జిల్లా పోలీసు ఉన్నతాధికారి రంగంలోకి దిగిపోయారు... మైనారిటీ తీరని బాలికను ఓ ఇద్దరు యువకులు కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారన్న ఫోన్ కాల్తో ఏకంగా జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు... వెంటనే ఆ ఇద్దరు యువకులను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు... బాధిత బాలికతో మాట్లాడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు... ఒంగోలు ఎన్జవో కాలనీలో జరిగిన ఈ ఘటన స్థానకంగా కలకలం రేపింది... ఓ ఇద్దరు యువకులు బాలిక ఇంటి సమీపంలోనే ఆమెను టీజ్ చేస్తూ బెదిరింపులకు గురిచేసి బైక్పై తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో కాలనీ వాసులు ఆందోళన చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. స్వయంగా ఎస్పీ నే ఘటనా స్థలానికి వచ్చి బాధితులకు అండగా నిలబడటంతో కాలనీ వాసులు ఆశ్చర్యానికి గురయ్యారు.

## వయనాడ్ బాధితులకు రూ.కోటి విరాళం

### మంచి మనసు చాటుకున్న మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్..

ప్రజా గొంతుక డెస్క్

కార్గిల్ వార్ సందర్భంలో కానీ, గుజరాత్ భూకంపం సంభవించినప్పుడు, సునామీ వచ్చి ప్రజలు ఇక్కట్లు పడుతున్నప్పుడు, ఉత్తరాఖండ్ వరదలు, కోనసీమ వరదల సమయంలో కానీ, వైజాగ్‌లో హుదూద్ వచ్చినప్పుడు, కోవిడ్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు.. ఇలా ఒకటేమిటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా నిలబడుతూ తనదైన స్పందనను తెలియజేసే మొట్టమొదటి వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడు కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు. కేరళ ప్రభుత్వానికి సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు ఇప్పటికే తమ మద్ధతుని తెలియజేసిన సంగతి తెలిసిందే. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ కలిసి వయనాడ్ బాధితుల కోసం కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. 'వయనాడ్ జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో నా గుండె తరుక్కుపోతుంది. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా సానుభూతిని ప్రకటించారు.



# కంటైనర్ లో గంజాయి....



## శంషాబాద్ పెద్ద గోల్కొండ పరిధిలో 800 కేజీలపట్టివేత

ఒడిస్సా నుండి మహారాష్ట్ర(వ య)తెలంగాణ సప్లై.

సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు వెల్లడి.



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

హైదరాబాద్ లో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టీమ్) పోలీసులు ఈ గంజాయిని గుర్తించారు.దాదాపు 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్వోటీ,శంషాబాద్ పోలీసులు కలిసి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు.పట్టుబడిన గంజాయి విలువ రూ. 2.94 కోట్ల విలువ ఉంటుందని పోలీసులు చెప్పారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఓ వాహనం ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా వెళ్తున్నట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు.ఈ స్థాయిలో గంజాయి తరలిస్తూ పట్టుబడటం ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.డీసీఎం డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి,హెూల్లప్ప,సప్లయర్ సునీల్ ఖోస్లా,జాగ సునాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ దందాకు మూలకారకులైన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.అరకుకు చెందిన వ్యక్తి గంజాయి సరఫరాదారుగా ఉన్నాడని, అతని పేరు రాము అని తెలిపారు.అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఇతను చాలా పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటాడని పోలీసులు తెలిపారు.కమీషన్ ఎజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశాకి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాము అనే వ్యక్తి గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ కూడా పరారీలో ఉన్నాడు. గంజాయి సరఫరాకు 2 లక్షలు"ఇలా గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసినందుకు ప్రతిసారి రూ. 2 లక్షలు రూపాయలు తీసుకుంటారు. నిందితులు అంతా కలిసి ఎంతకాలంగా గంజాయి సప్లై చేస్తున్నారో విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీస్ నిఘా తప్పించుకోవడానికి కంటైనర్ ముందు నిందితులు కార్ లో ఎస్కార్ట్ గా వచ్చారు. కంటైనర్ కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండి ఎక్కడైనా పోలీసుల తనిఖీలు ఉంటే అప్రమత్తం చేస్తారు. పోలీసుల నిఘానుండే తప్పించుకోవడానికి టోల్గేట్ వద్దకు కంటైనర్ రాగానే వాహనం నంబర్ ప్లేట్ మారుస్తారు. నిందితులపై అనుమానంతో 15 నుండి 25 రోజులు వరకు ఈ కేసు పై వర్కౌట్ చేసాం. నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి పటాన్చెరువు వద్ద మరొక వెహికల్ లో గంజాయిని మారుస్తారు. మార్చిన ఆ వెహికల్ లో గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్తారు.విట్టల్ రెడ్డి పరవాడ సెజ్ లో సాల్వెంట్ డ్రమ్ములను కంటైనర్ లోడ్ చేసుకున్నాడు. కంటైనర్ ముందు భాగంలో సాల్వెంట్ డ్రమ్స్ పెట్టి వెనకాల భాగంలో గంజాయి ఉంచారు. కెమికల్స్ డ్రమ్ములను కూడా జిఎస్టి వేబిలు లేకుండా తరలిస్తున్నారు.ఆ కెమికల్ సాల్వెంట్స్ ఏంటి అన్న అంశంపై కూడా విచారణ చేస్తాం. మొత్తం ఏడుగురు నిందితులు గంజాయి సప్లై లో భాగంగా ఉన్నారు..ఇందులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసాం. మిగతా ముగ్గురు నిందితులను పరారీలో ఉన్నారు..వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటాం" అని పోలీసులు అన్నారు...

## ఆర్థిక సాహాయం కొరకు  కొరకు ఎదురు చూపులు






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం(హాలియా మున్సిపాలిటీ )

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండలం ఇబ్రహీంపేట అలీ నగర్ వద్ద నివాసం ఉంటున్న ఆర్.పి నాగమణి కూతురు కనీగంటి సామ్రాజ్యం పేదకుటుంబీకురాలు రక్త కణాల వ్యాధితో హైదరాబాద్ హాస్పిటల్ ఐసీయూ లో ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నది. ఇప్పటికే 5 లక్షలు ఖర్చు అయినది మెరుగైన వైద్యం కోసం ఇంకా లక్షలలో ఖర్చు అవుతది అని డాక్టర్స్ చెబుతున్నారు మానవతద్రుపదంతో ఎవరికి చేతనైన సాహాయం చేసి పేద కుటుంబాన్ని ఆదుకోగలరని కుటుంబం వేడుకుంటున్నారు సహాయం కొరకు ఫోనపే /గూగుల్ పే - నెంబర్ 7416468400 (రావిల శ్రీదేవి )

## ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా చేయూత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో,ఆర్.ఆర్.గౌడ్





ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా చేయూత ఇస్తుందని యువ నాయకులు తోకల మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్,సుష్మా మహేందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బండి.గోపాల్ యాదవ్,నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, వారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని ఉన్నారు.అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న,పి మౌనిక యాదవ్ 21000/రూ /లు, చేవెళ్ల జగన్నాథంకు 26500/రూపాయిలు,ఎహ్. కృష్ణ, 36500/రూపాయలువారికీ ముఖ్యమం త్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును ఆదివారం యువ నాయకులు తోకల మురళీకృష్ణ, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, కౌన్సిలర్ విజయలక్ష్మి కి యువ నాయకులు తోకల. మురళి కృష్ణ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 6వ వార్డు కౌన్సిలర్ వై.కుమార్,మనోహర్ గౌడ్,శ్యామ్ సుందర్ చౌదరి,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యా కలెక్టర్ సారు..మాకు న్యాయం చేయండి.

ఇది ఓ భూమి కోల్పోయిన దళిత బాధితునీ ఆవేదన.



ములుగు ఆగస్టు 4( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) : ములుగు జిల్లా, ములుగు మండలంలోని, కాసిందేవిపేట గ్రామము, ఎస్సీ మాదిగ కులానికి చెందిన కవ్వంపల్లి అనిల్ కుమార్, డిగ్రీ చదువుకున్న ఓ నిరుద్యోగి ఆవేదన, మా అత్తగారు బండారుపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 348 గల ఎకరం భూమిలో పసుపు కుంకుమల క్రింద 10 గుంటలు ఇవ్వగా, అందులో గత ప్రభుత్వం వారు ఐటీడీఏ, జిసిసి పెట్రోల్ బంకు నకు తీసుకొనగా, మాకు న్యాయం చేయాలని టెంట్ వేసుకొని ధర్నా చేయగా, గత ఎమ్మార్వో, కలెక్టర్ గారు మాకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్లాటు, ఏదైనా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయాన్ని గత కలెక్టర్ గారికి అర్జీ ద్వారా ఎన్నో మార్లు మొర పెట్టుకున్నప్పటికీ మీకు ఏమైనా జాబులు పడ్డప్పుడు అందులో ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ములుగు మెడికల్ కాలేజీలో అవుట్సోర్సింగ్ లో ఉద్యోగం ప్రకటన వెలువడిన తర్వాత నేను అందులో ఆఫీస్ సబార్డినేట్, డాటా ఎంట్రీ ఆపరేటర్, రికార్డ్ అసిస్టెంట్ ఈ మూడు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నాను. ఇందులో మూడింటికి నేను అర్హత పొందాను. ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి వర్యురాలు దృష్టికి తీసుకు వెళ్లగా ఇప్పుడు ఉన్న కలెక్టర్ గారికి, వాళ్లు భూమి కోల్పోయిన నిర్వాసితులు, ఉద్యోగ అవకాశం ఇవ్వండి అని ఎండాస్ చేయడం జరిగినది. ములుగు మెడికల్ కాలేజీలో ఉద్యోగాల ఫైనల్ లిస్ట్ వెలువడక ముందే కలెక్టర్ గారికి కలిసి, మేము బండారుపల్లిలో పెట్రోల్ పంపు నందు భూమి కోల్పోయిన నిర్వాసితులం, సార్ నాకు ఏజ్ క్రాస్ అవుతుంది అని ,మాకు ఏదైనా ఉద్యోగం కల్పించండి, అని వేడుకున్నప్పటికీ మాకు న్యాయం చేయలేదు. ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి, అధికారులు వస్తున్నారు.. పోతున్నారు కానీ, మాకు న్యాయం మాత్రం జరగట్లేదు, అయ్యా కలెక్టర్ గారు మాకు న్యాయం చేసి, మాకు ఏదైనా ఉద్యోగ భద్రత కల్పించి, మా కుటుంబాన్ని ఆదుకోగలరని వేడుకుంటున్నాము.

## మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- డా.బి.అర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న జె. శేషగిరి రావ్ కోవిడ్ బారినపడి ఊపిరితిత్తులకు తీవ్ర ఇన్ఫెక్షన్ అయ్యి హై-టెక్ సిటీలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కానీ ఆసుపత్రి ఖర్చులు భరించలేనిస్థితిలో కుటుంబం ఉందని తెలుసుకున్న సభ్యులు తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ద్వారా చెక్కు రూపంలో %=o%.50,000/- ఆర్థికసహాయంను అతని కుటుంబం సభ్యులకు ఆసుపత్రి యందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్, ప్రధాన కార్యదర్శి జె. ప్రేమ్, సాల్వది,కిషోర్ కుమార్ మొదలగు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు హాజరైనారు.

## పేదింటి మహిళకి పెద్ద కష్టం - ప్రభుత్వం ఆదుకోవాలనీ వేడుకుంటున్నము

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// ఇబ్రహింపేట//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట అలీ నగర్ వద్ద నివాసం ఉంటున్న ఆర్ పి నాగమణి కూతురు కనీగంటి సామ్రాజ్యం పేద కుటుంబీకురాలు రక్త కణాల వ్యాధితో హైదరాబాద్ హాస్పిటల్ ఐ సి యూ లో ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నది. ఇప్పటికే 5 లక్షలు ఖర్చు అయినది మెరుగైన వైద్యం కోసం ఇంకా70 లక్షల ఖర్చు అవుతది అని డాక్టర్స్ చెబుతున్నారు మానవతద్రుకృథంతో ఎవరికి చేతనైన సాయం చేసి పేద కుటుంబాన్ని ఆదుకోగలరని ఆ కుటుంబం వేడుకుంటున్నారు సహాయం చేయతల్చుకున్నవారు ఈ నెంబర్ కి అమౌంట్ పంపగలరు.ఫోన్ పే -గూగుల్ పే 7416468400 రావిళ్ళ శ్రీదేవి, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ఆదుకోవాలని సి ఎం రేవంత్ రెడ్డినీ సహాయం కోరుతున్నారు

## సాదు రమేష్ రెడ్డికి నామినేట్ పదవి ఇవ్వాలి కోరుకుంటున్న ప్రజలు

కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహాన్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



నేటి రాజకీయాల్లో నమ్మిన వ్యక్తుల్ని మోసం చేసే నాయకులు ఎంతోమంది ఉన్నా కూడా తను నమ్మిన నాయకుడి కోసం తన వాళ్ళ కోసం పరితపించే వ్యక్తి మన సాదు రమేష్ రెడ్డి జిల్లా రాజకీయాలని తాను ఎక్కడ ఉంటే అక్కడ విజయం తను ఎక్కడ పోటీ చేస్తే అక్కడ ఘన విజయం అది తుమ్మల నైజం అలాంటి తుమ్మల కు అత్యంత సన్నితుడు గర్వించదగ్గ వ్యక్తి మనసాదు ఇప్పుడు అప్పుడు కూడా జిల్లా రాజకీయాల్ని శాసించే తుమ్మల కు అత్యంత సన్నితుడు నమ్మక శాలి అయినా మన సాధు తాను రాజకీయాల కంటే ముందు కూడా వ్యాపారం చేస్తూ సామాజిక సేవ తన వంతు బాధ్యతగా ఎంతోమందికి సహాయపడ్డ వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్న మన సాదు రమేష్ రెడ్డి తుమ్మల కు అనుచర గణం నుండి రానున్న రోజుల్లో మంచి పదవులు ఆశించి అధిరోహించి,ఖమ్మం జిల్లా గర్వించే విధంగా మంచి పనులు చేస్తూ తుమ్మల నాగేశ్వరావు ఆశయ సాధనకు కృషి చేయాలని వారికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో లి మంచి నామినేట్ పదవిని కట్టపెట్టాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు,కోరుకుంటున్నారని కాంగ్రెస్ యువజన,నాయకులుమంగీలాల్ చౌహాన్,ఒక,ప్రకటనలో,తెలియజేసినారు

## స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిరెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావుకు ఘన సన్మాన%శీ% చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరములకు పైగా మన మధిర మండలంలో హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తూ ట్రాన్స్ఫర్లో భాగంగా కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయినా భాస్కర్ రావు సామాన్య ప్రజలతో మమేకమై, విద్యార్థులకు ఉత్సాహాన్ని ఊపిరిని ఇస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేయుటలో తన వంతు పాత్రను ఇష్ట పూర్తిగా పనిచేయుచు ఆరోగ్య సేవలను ఆరోగ్య అవగాహనను అందించారని కోవిడ్ కష్టకాలంలో ప్రజల వెన్నంటే ఉండి సామాజిక మాధ్యమాల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షించారనిఅంతేకాక ఎంతోమంది పిల్లలకు పెద్దలకు గత రెండు సంవత్సరముల నుండి స్విమ్మింగ్ కోచ్ గా శిక్షణ ఇచ్చారని ఫిట్నెస్ పై విద్యార్థుల్లో పెద్దలలో అవగాహన కల్పించారని మాట్లాడుతూ ఈ సందర్భంగా అభినందనలు ఘనంగా సత్కరించినారు.

## కొత్తూరు మండలం  భామిని మండలం   నులగాజోడు గ్రామం కడుము   గ్రామంలో  ఉన్న రోడ్ల సమస్య పైన అధికారులు వెంటనే స్పందించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా



శ్రీకాకుళం జిల్లా భామిని మండలం నులగజోడు గ్రామం కొత్తూరు మండలం కడుము గ్రామం లో రహదారి సమస్యలు గ్రామ సరిహద్దులో ఉన్న బీటీ రహదారులు ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మండలంలోని కొత్తూరు నుండి బత్తిలి నుంచి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది చిన్నపాటి చినుకు పడితే రహదారి అంతా చిత్రగా మారుతుంది రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రోడ్లు సరిగా లేకపోవడం వలన ప్రయాణించే నిత్య నరకాన్ని చూసినట్లుగా ఉంటుంది విద్యా వైద్య సంస్థలతో పాటు వ్యాపార సముదాయాలు అధికంగా ఉండుతోపాటు గ్రామాల దూరవరం తగ్గుతుంది అందుకే మార్గంలో వర్షపు నీటితో గుంతలు గుంతలు ఉండడం ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అధికారులు వెంటనే స్పందించి రహదారులు రోడ్లు కొత్తవి నిర్మించవలసిందిగా గ్రామంలో ఉన్న గ్రామస్తులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే రోడ్లు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## శ్రీ పావని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం

ఉచిత మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.శ్రీకాంత్ రెడ్డి, డా.పావని రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హాస్పిటల్ వైద్యులు దాదాపు 200 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ తాజ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, జలేంధర్, గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్ కుమార్, పల్లెర్ల నరేష్, రాజేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



నందిగామ మండలం కొణతమాత్కూరు గ్రామంలో విష జ్వరాలు ప్రభలుతూ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల అభ్యర్థన మేరకు మధిర లోని కేవిఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు విష జ్వరాలకు మరియు ఇతర ఇబ్బందులు ఉన్న వారికి డా.కోట రాంబాబు మరియు వారి సిబ్బంది ఉచితంగా వైద్యం అందించి తగిన రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇచ్చారు. విష జ్వరాలు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థులకు వివరించి పలు సూచనలు చేశారు. అడిగిందే తడువుగా గ్రామానికి వచ్చి వైద్య శిబిరం నిర్వహించిన డా.కోట రాంబాబు కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

చర్ల మండలంలో ప్రతీ ఆదివారం - అన్నదానం - 140 వ వారం కార్యక్రమంలో భాగంగ కీర్తిశేషులు శ్రీరాముల వీరరాఘవులు గారి జ్ఞాపకార్ధం.వారి భార్య శ్రీమతి విజయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు పంపిన 5,000 /- వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ,ఓ మంచి సోకల్పంతో 140 వారాల క్రితం మొదలైన ఈ మహాయజ్ఞం కు సహకరిస్తూన్న మిత్రులందరికీ ధన్యవాదములు తెలిపారు. అలాగే ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి ఈ అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు శ్రీరాముల సాంభమూర్తి మాష్టారు, చింతలపూడి అశోక్ దంపతులు, కొంగూరు నర్సింహారావు,పరిటాల రమణ, ముమ్మనేని అరవింద్,మర్ల ప్రసాద్,దొడ్డ ప్రభుదాస్,దొడ్డి సూరిబాబు,రమణారావు, కొమరవరపు రవి,కర్ణాటి మధు,సొల్లంగి నాగేశ్వరరావు, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను ఆమోదించి పనులు పూర్తి చేయాలి

జిల్లా కేంద్రంలో ఆగస్టు 9న జరిగే సదస్సును జయప్రదం చేయండి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి



ప్రజా గొంతుక/మర్రిగూడ: నల్లగొండ జిల్లాలో దుర్భిక్షనికి గురయ్యే మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని ప్రాజెక్టుల డిపిఆర్ ను ఆమోదించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరుతూ ఆగస్టు 9న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అత్యధిక ఫ్లోరిన్ ఈ ప్రాంతంలోనే ఉన్నదని దీనివల్ల ప్రజల తీవ్రమైన అనారోగ్యాన్ని గురవుతున్నారని అన్నారు. సాగునీరు లేకపోవడం వలన భూములు బీడులుగా మారాయని తెలిపారు. కూలీలు, ప్రజలు గ్రామాలకు గ్రామాలు వలసలు పోయే పరిస్థితి దాపురించిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాల అధికారంలో కొనసాగిన ఫ్లోరిన్ బాధితుల గురించి ఉపన్యాసాలు ఇచ్చినప్పటికీ తాగునీరు, సాగునీరు అందించడానికి అవసరమైన డిండి ఎత్తిపోతల పథకాన్ని డిపిఆర్ ఆమోదించకపోవడం చాలా అన్యాయం అన్నారు.పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు జీవోఎంఎస్ నెంబర్ 105 ద్వారా డీపీఆర్ ను ఆమోదించారని కానీ 107 జీవో ద్వారా డిండి ఎతిపోతుల పథకం డీపీఆర్ ను ఆమోదించలేదని తెలిపారు.మునుగోడు,దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ డిండి ప్రాజెక్టు విషయంలో దృష్టి సాధించలేని ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే డిపిఆర్ ను ఆమోదించి తగినన్ని నిధులు విడుదల చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పూర్తి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల పరిశీలన చేయడం జరిగిందని అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రాజెక్టుల మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించినట్లు తెలియజేశారు.ఈ ప్రాజెక్టుల పూర్తి కి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఆగస్టు 9న శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, మరిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఎం నాయకులు బొట్టు శివకుమార్, మైల సత్తయ్య, కొమ్ము లక్ష్మయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, దామెర లక్ష్మి, మల్లేటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మొక్కలు నాటిన పాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలకేంద్రంలో ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మొక్కలు నాటిన పాయంఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అడవులతోనే మానవ మనుగడ ముడిపడి ఉన్నదని అడవులను రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు మొక్కలు నాటకం ద్వారా వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని తద్వారా వర్షాబావ పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ విధంగా ఇంటింటికి మొక్కలు నాటాలని ప్రజలను కోరిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యు లు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమం లో తహశిల్దర్ రాఘవరెడ్డి , ఎంపీడీఓ, మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక/మర్రిగూడ : ఆస్పత్రి పాలైన వారికి ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ఆదివారం రోజున లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన నక్క స్వాతి కి రూ.60 వేల రూపాయలు, జంగిలి సైదులు కు రూ.29500/- రూపాయలు, దోసపాటి ప్రియాంక కు రూ.23 వేల రూపాయలు, నక్క రమేష్ కు 27 వేలు, రామవత్ ప్రసాద్ కు 13వేలు, దాసరి స్వప్న కు 21 వేల రూపాయలు,దామెర జంగయ్య కు 43500/- రూపాయలు, కొట్టల గ్రామానికి చెందిన కక్కునూరి అనితకు 22వేలు, బుర్ర సాలమ్మ కు 17500/- రూపాయలు, ఇందుర్తి గ్రామానికి చెందిన శ్రీరామదాసు పల్లవి కి 60 వేల రూపాయలు, ఉరుపక్క ముత్యాలు 37500/- రూపాయలు, మందడి అనిత కి 23500/- రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, నడికొండ లింగారెడ్డి, గంట యాదయ్య, గంట ముత్యాలు, జంగిలి రవి, పాదం రవి, మందడి ప్రభాకర్ రెడ్డి, పోకల నరసింహ, యనమల నరసింహ, ఏర్పుల శ్రీశైలం,చిర్రాపు వెంకట్ రెడ్డి,మెండ లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మేజర్ గ్రామపంచాయతీకి వెంటనే రెగ్యులర్ కార్యదర్శి నియమించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

చర్ల మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండాచరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలోని అత్యంత పెద్దదైన మేజర్ చర్ల గ్రామపంచాయతీ కి రెగ్యులర్ కార్యదర్శి నియమించాలని అన్నారు గతంలో ఉన్న రెగ్యులర్ కార్యదర్శి ట్రాన్స్ఫర్ అవ్వడంతో నాటి నుంచి నెట్ వరకు చర్ల మేజర్ గ్రామపంచాయతీలో రెగ్యులర్ కార్యదర్శి నియమించలేదని అన్నారు రిక్రూట్మెంట్లు జరపకుండా ట్రాన్స్ఫర్లు చేయడం సమంజసం కాదని ఇది ప్రజలకు అన్యాయం చేసినట్లే అవుతుందని అన్నారు రెగ్యులర్గా పంచాయతీలో ఉండి నిరంతరం పనిలో ఉన్నప్పటికీ మేజర్ గ్రామపంచాయతీలో గతంలో ఇంకా పని మిగిలి ఉండేదని అన్నారు ఇన్చార్జి వ్యవస్థలో పంచాయతీ పరిపాలన సాధ్యం కాదని అన్నారు వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం మెండుగా ఉంటుంది పరిశుభ్రత లేకపోతే ప్రజలు అనారోగ్యాలు బారిన పడేటువంటి ప్రమాదం ఉంటుందని అన్నారు కచ్చితంగా పంచాయతీ ఇంచార్జి పరిపాలనలో పారిశుద్ధ్యనికి పరిపాలనకు న్యాయం జరగదని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో మల్టీపర్పస్ విధానం కారణంగా ఒక్క పంచాయతీలోని పనిని సంపూర్ణంగా చేయడం సాధ్యం కాదని అన్నారు కాబట్టి ప్రజల అవసరాలను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కార్యదర్శులకు పడుతున్న అదనపు పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి నియమించాలని డిమాండ్ చేశారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చెన్నం మోహన్ మెహమాదా నాగమణి, కృష్ణవేణి తదితరులు

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ ప్రెసిడెంట్ లకు ఘన సన్మానం

ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు వాసవి కపుల్స్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ లను ఆదివారం ఘనంగా సన్మానించారు. పూర్వ ప్రెసిడెంట్ లు గుడుగుంట్ల విద్యాసాగర్, మిట్టపల్లి రమేష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తొనుకునూరి సంతోష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, క్యాబినెట్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, కపుల్స్ క్లబ్ సెక్రటరీ పోలిశెట్టి ఉమేష్, ట్రెజరర్ బుద్ధ భాను తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత ఎనిమిది నెలల నుండి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రతి రోజు ఉదయం రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వారి తండ్రి జ్ఞాపకార్థం గత ఎనిమిది నెలల నుండి ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



## బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బి బి నగర్ లెప్రసీ వాసులకు దుప్పట్లు పంపిణి చేసిన



నల్గొండ ఉమ్మడి జిల్లా డి. సి. యం. యస్ చైర్మన్ బోర్లు వెంకటరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బి. బి. నగర్ మండల కేంద్రంలోని పీర్ల గుట్ట, లెప్రసీ కాలనీలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో లెప్రసీ నిరుపేద 40 కుటుంబాలకు దుప్పట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బోళ్ల వెంకట్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా డి. సి. యం. యస్ చైర్మన్ పాల్గొని దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్, ఈ సందర్భంగా బి బి నగర్ లెప్రసీ సొసైటీ అధ్యక్షురాలు వీరముష్టి యల్లమ్మ (ఎస్తేరమ్మ ) మాట్లాడుతూ లెప్రసీ కాలనీలో సి సి రోడ్లు లేక మరియు డ్రైనేజి కాలువలు, ప్రహరీ గోడ లేక కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టి కి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమం లో బి బి నగర్ లెప్రసీ సొసైటీ ఉపాధ్యక్షులు మొర్రిగాడి నర్సింహా, సహ కార్యదర్శి వీరముష్టి ఆంజనేయులు (ఆమోస్ ), పెంటయ్య, యం. డి.అజిజ్, సోమయ్య, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ఏర్పుల క్రిష్టఫర్, పాల్వాయి అజయ్,కిషన్ కుమార్,చిందం వెంకటేష్ (నెహెమ్యా) తదితరులు పాల్గొన్నారు

## కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు బొమ్మిడి లక్ష్మినారాయణ అధ్యక్షతన ఆదివారం స్థానిక కిరణా ఫ్యాన్సీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా పాలవరపు నర్సింహ రావు, కోశాధికారి గా చల్లా విశ్వనాథం, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వెంపటి పురుషోత్తం, దాంగ్డే సుభాష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెన్న రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ తన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కిరాణ ఫ్యాన్సీ వర్తకుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. మిగిలిన కమిటీని త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సవరాల సత్యనారాయణ, పోతుగంటి వెంకటేశ్వర్లు, చల్లా లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు వెంటనే పంపిణీ చేయాలి

**ఎన్నికల హామీలు అమలు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:**



హుజురాబాద్ నియోజకవర్గం లో అధికార, ప్రతిపక్ష పార్టీల ఆధిపత్యం కోసం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయకుండా సంవత్సర కాలం పాటు కాలయాపన చేస్తున్నారని వెంటనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలంగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకుండా ఉండడం మూలంగా చెక్కుల నిర్ణిత గడువు ముగిసి మళ్లీ పక్షం రోజుల క్రితం కొత్త చెక్కులు వచ్చినప్పటికీ పంపిణీకి చేయకపోవడం శోచనీయమన్నారు.ప్రోటోకాల్ పేరుతో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే చెక్కులు పంపిణీ చేయాలని, వారం రోజుల్లో పంపిణీ చేయని యెడల లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో కాలిపోయిన గుడిసె బాధితులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో దేశవ్యాప్తంగా ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధారాధత్వం చేసిందని, 200 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేసింద న్నారు. దేశంలో నిరుద్యోగం తారస్థాయికి పెరిగిందన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ మతోన్మాద రాజకీయాలు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి 7500 రైతుల అకౌంట్లో వేయాలని, వ్యవసాయ కూలీలకు 12వేలు, కౌలు రైతులకు 15వేలు నేరుగా అకౌంట్లో వేయాలన్నారు. ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, ఎవరికి కేటాయించకుండా నిరుపయోగంగా ఉన్న ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని రిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతి 3116 ప్రతి నిరుద్యోగి అకౌంట్లో వేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఈ రాష్ట్రంలో ఇవ్వలేదని, లక్షలాది కుటుంబాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు దూరమవుతున్నారన్నారు. వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని,రైతు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ 500 ప్రకటించి అమలు చేయాలన్నారు.ఆన్లైన్ ఇబ్బందులతో గృహజ్యోతి పథకానికి అర్హులు కానీ వారందరికీ గృహ జ్యోతి అమలు చేయాలని,ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని,ప్రైవేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయని, వెంటనే జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెల్మారెడ్డి రాజిరెడ్డి, నాయకులు మైదం శెట్టి యుగంధర్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం మండల నూతన అధ్యక్షునిగా

ఆదిమూలం సోమేశ్ వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల కేంద్రంలో ఆదివారం మేరు సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షునిగా ఆదిమూలం సోమేశ్ ప్రధాన కార్యదర్శిగా వెంపటి నరేష్ కోశాధికారిగా వెంపటి మత్స్యగిరి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మేరు సంఘం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అంతేకాకుండా ప్రభుత్వం తరపున వచ్చే నిధుల కోసం పోరాడుతానని తెలిపారు నన్ను నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్న మేరు సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆదిమూలం గోపి గౌరవ అధ్యక్షులు కీర్తి రమేష్ దోమకొండ సత్యనారాయణ వెంపటి రాజు కీర్తి శ్రీనివాస్ రెగ్యులర్ టైలర్ కీర్తి రమేష్ వెంపటి లక్ష్మీనారాయణ రామగిరి వెంకటేష్ కీర్తి సత్యనారాయణ ఆదిమూలం రమేష్ వెంపటి అశోక్ కీర్తి వెంకటేశం ఆదిమూలం శ్రీనివాస్ కీర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వరగిరి గట్టు చెన్నకేశవ స్వామి యజ్ఞాలు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ ఆగస్టు 4

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం గోవిందపల్లి గ్రామం శ్రావణ తొలి అమావాస్య రోజు యజ్ఞయాగాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి మల్లప్ప గురుస్వామి భక్తులు చైర్మన్ కమిటీ సభ్యులు అందరు హాజరై యజ్ఞం జరుపుకోవడం జరిగింది హరిహరుల క్షేత్రామైన గట్టు చెన్నకేశవ స్వామి తొలి సోమవారం శనివారాలు ప్రారంభమైన చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకోవాలని జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనగలరని భక్తులందరికీ కమిటీ సభ్యులు మనవి కోరుతున్నారు ఇట్లు దేవస్థాన కమిటీ గ్రామాల సభ్యులు గోవిందుపల్లి తండాలు కాప్లాపూర్ రంగారెడ్డి పల్లి జానంపల్లి గ్రామాల కమిటీ సభ్యులు కోరడమైనది.



# తెలంగాణ యువత నిరుద్యోగుల భవిష్యవాణి జాబ్ క్యాలెండర్

**ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్//నాగార్జున సాగర్ నియోజక వర్గం//నల్లగొండ జిల్లా//**



జాబ్ క్యాలెండరు తో కొత్త చరిత్ర సృష్టించిన రేవం రెడ్డి ప్రభుత్వం నిర్ధిష్టమయిన ఉద్యోగ కాలమాని లేక నోటిఫికేషన్స్ రాక మానసిక అందోళన తో హాస్టల్ లో ఆడ బిడ్డలు ఉరి తాడుతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు తెలంగాణ సమాజం మరిచిపోలేదు.యూపీఎస్సీ,స్టాప్ సెలక్షన్ కమీషన్ తరహాలో జాబ్ క్యాలెండరు ను రూపోందించడం అభినందనీయం నాగార్జునసాగర్ నియోజకవర్గంప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం గా కష్టపడి చదివే నిరుద్యోగ యువతకి జాబ్ క్యాలెండరు భవిష్యవాణి లాంటిది అని హాలియా పట్టణంలో తన నివాసం లో మాట్లాడుతూ ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్నారు. నిరుద్యోగ యువత కి నియామాకాలే లక్ష్యం గా ఏర్పడిన తెలంగాణ రాష్టం లో గత ప్రభుత్వం పదే ఎండ్ల కాలంలో ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడి లో అంకితభావం లోపం వలన ఉద్యోగ నోటిఫికేషన్స్ వస్తాయో రావో అనే దాని పై నిర్ధిష్టమయిన కాలమణి లేక తెలంగాణ యువత అయోమయం లో పడి అప్పులు చేసి కోచింగ్ సెంటర్ లో వేల రూపాయలు చెల్లించి శిక్షణ తీసుకొని ఉద్యోగ నోటిఫికేషన్ కోసం కళ్ళలలో వత్తులు పెట్టుకోని నిరీక్షించి, వెలువడిన నోటిఫికేషన్ కోర్ట్ కేసు రూపం లో రద్దు కావడం వారిని తీవ్ర మానసిక ఒత్తిడి కి గురి చేసింది.నిర్ధిష్టమయిన ఉద్యోగ కాలమాని లేక నోటిఫికేషన్స్ రాక నిరీక్షించి ప్రభుత్వం ఉద్యోగం నిరుద్యోగులకి అందని ద్రాక్ష అయిందని మానసిక ఒత్తిడి తో హాస్టల్ లో ఉంటూ పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయినా ఆడ బిడ్డలు ఉరి తాడుతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు తెలంగాణ సమాజం ఇంకా మరిచిపోలేదు నియామకాల పేరుతొ ఇంటికి ఒక్క ఉద్యోగం అని ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువత భవిష్యత్తు ను అగమ్యగోచరం చేసిన గత కేసీఆర్ గారి ప్రభుత్వం.2014 నుండి 2023 ఎలక్షన్స్ వరకు పోరాటాలా పురిటిగడ్డ, చదువులతల్లి తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టు అయినా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల గురించి గత దశబ్దాల కాలంలో ఊసు ఎత్తడానికి కూడా ఇష్టపడని కేసీఆర్ అండ్ ఫ్యామిలి ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల పైన మొసలి కన్నీరు కార్చడం హాస్యస్పందగా ఉందని తెలంగాణ సమాజం గమనిస్తుంది ఇసడించుకుంటది.రేవంత్ రెడ్డి సారద్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జాబ్ క్యాలెండరు ద్వారా అన్ని ఉద్యోగాలు గ్రూప్ -1,2,3 సర్వీసులతో పాటు పోలీస్, సింగరేణి, గురుకుల, వైద్య విభాగాల ఉద్యోగాలతో పాటు ఉపాధ్యాయ ఆధ్యాపక పోస్టుల వెలువడే నిర్ధిష్ట తేదీనని ప్రకటించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం గా ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ యువత ఖచ్చితమయిన ప్రణాళిక తో ఉద్యోగాలు సాధించడం సాధ్యం అని జాబ్ క్యాలెండరు నిరుద్యోగ యువత భవిష్యత్ కి కల్పవృక్షం అని పేర్కొన్నారుమేనిఫెస్ట్ లో ప్రకటించిన విధంగా జాబ్ క్యాలెండరు ని ప్రకటించి కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యువత నిరుద్యోగుల అభ్యున్నతి పట్ల తమ అంకితభావాన్ని చాటి చెప్పారని తెలియజేశారు

## 5 ప్రభుత్వ ఉద్యోగాలతో సత్తా చాటిన వలిగొండ వాసి

వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బోదాసు శ్రీను, సునీతా ప్రథమ పుత్రుడు హరి ప్రకాశ్ ఇటీవలన. , వెలువడిన ఎఇఇ ఫలితాలలో మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. అలాగే ఇఎ , కానిస్టేబుల్, టీపీబీఓ(టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్ సిర్), గ్రూప్-4 వంటి ఉద్యోగాల్లోనూ ఎంపికయ్యాడు. హరి ప్రకాష్ పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేసారు.

## వలిగొండ.మూసి వంతెనకు నిధులు మంజూరు

వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మూసి వంతెన నుండి.చిట్యాలకు వెళ్లే మెయిన్ రోడ్డు పైగల బ్రిడ్జి మరమ్మతుల కోసం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 30.04.948 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకల కిష్టయ్య. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ రోడ్డు వెంట మూసి బ్రిడ్జిపై వాహనదారులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడ్డారని అది చూసి చలించిన ఎమ్మెల్యే వెంటనే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు



## వ్యాపారస్తులు ప్లాష్టిక్ కవర్లు వినియోగించరాదు- హాలియా కమిషనర్ -యం డి మున్వర్ అలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హలియ మున్సిపాలిటీలోని అందరు వ్యాపారస్తులు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హాలియ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదించనైనది. కావున వ్యాపారస్తులందరూ తేదీ 10.08.2024 వరకు మీ దగ్గర ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను క్లియర్ చేసుకోగలరు. లేనియెడల తేదీ 11.08.2024 నుండి మీయొక్క షాపులలో సోదాలు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు దొరికిన షాపుల యజమానులకు10 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. కావున వ్యాపారస్తులందరూ ఇట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి సహకరించగలరని తెలియజేయనైనది



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

టి.జే.యు జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా డిమాండ్

యాదాద్రి.భువనగిరి ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానుర్ బాబా మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి జిల్లాలో పూర్తి స్థాయి లో పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.వెంటనే ఆయా శాసనసభ్యులు, ప్రభుత్వ అధికారులు, సమస్యను తక్షణమే స్పందించి, నివాసయోగ్యకరమైన స్థలాలను కేటాయించి పట్టాలను పంపిణి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని జర్నలిస్టులకు కూడా మొదటి విడతలో వర్తింప చేసే విధంగా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.ఖాజా ఫసి యుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిన మత్యాస్,జిల్లా కార్యవర్గ సభ్యులకు గట్టికొప్పుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్,పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా పల్లెటి లక్ష్మణ్ మాదిగ





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా, నల్గొండ పార్లమెంటు ఇన్చార్జిగా జిల్లా కేంద్రానికి చెందిన పల్లేటి లక్ష్మణ్ మాదిగ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ సుప్రభాత్ హొటల్లో రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేతుల మీదుగా నియమక పత్రాన్ని పల్లెటి లక్ష్మణ్ మాదిగ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీస్ టీఎస్ ఉద్యమంలో కీలకపాత్ర వహించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ టీఎస్ నుంచి ఏ పిలుపునిచ్చిన ఉద్యమంలో భాగస్వామ్యం కావడం జరిగింది. ఉద్యమంలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ కు ప్రత్యేక ధన్యవాదములు. తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఎమ్మార్పీఎస్ టిస్ నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటాని అన్నారు. మాదిగల సమస్యలపై పోరాటం చేయడంలో ముందుంటానని తెలిపారు.

# ఆపద బాంధవుడిలా ఆర్థిక సహాయం అందజేత

## ఆపద వచ్చింది అంటే గుర్తుకొచ్చే వ్యక్తి కొండి వెంకటరెడ్డి

### పలు మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి బాల్యమిత్రుడు రాగిచెట్టి ముత్తయ్య తల్లి రాగిచెట్టి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి మిత్రుడు ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతు సహాయంగా 5000,రూపాయలు ఆర్థిక సాయం అందించారు, వారం రోజుల క్రితం మరణించిన టేకులపల్లి యాదమ్మ, మరియు కూరాకుల ఎల్లమ్మ, కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు . మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమం బొమ్మన ఆంజనేయులు, అల్వాల ఎల్లయ్య, పైసా బిక్షపతి, అల్వాల నర్సింగరావు, కర్రీ వెంకటయ్య, యాదగిరి, కూరాకుల సుభాష్, కూరాకుల రవి, కర్రే లక్ష్మియ్య, రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# పనికర గ్రామంలో రాత్రి దొంగల బీభత్సం గ్రామ ప్రజల ఆందోళన

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర లొ శనివారం రాత్రి ఇద్దరు దొంగలు చోరీకి యత్నించగా గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాదర్ ఇంటిలో ప్రవేశించి చిన్నారుల స్కూల్ బ్యాగులు ఎత్తుకెళ్లి జమ్మి చెట్టు ప్రాంతంలో ఉన్న కుంట రాము కిరాణం షాప్ లోకి ప్రవేశించి అతని ద్విచక్ర వాహనాన్ని దొంగిలించే క్రమంలో కుటుంబ సభ్యులు మేల్కొని వారిని పట్టుకోవడంతో ఒక వ్యక్తి తప్పించుకొని పారిపోతుండగా అతడిని వెంబడించి పట్టుకున్నా గ్రామస్తులు స్థానికులు నెక్కొండ ఎస్ఐకి సమాచారం ఇవ్వడంతో పోలీసులు దొంగలను అదుపులోకి తీసుకున్నారు దొంగలు తెలుగు హిందీ భాషల్లో మాట్లాడుతున్నారని గ్రామస్తులు తెలిపారు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# ఆర్థిక సహాయం అందజేత

## కోడూరుశివకుమార్ గౌడ్,





ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేటగత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి,కొన్నే గ్రామానికి వచ్చిన చీర నరేష్ ను అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబానికి భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు, శివకుమార్ గౌడ్,మరియు గత నెల రోజుల క్రితం జీడి రవీందర్ ప్రమాదవశాత్తు బండి పై నుండి పడి చేయు విరిగిన అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అతని కూడా ఆర్థిక సాయం అందించారు, ఆర్థిక సాయం అందించి నందుకుగాను చీర నరేష్ కుటుంబం శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ ,కందుకూరి నవీన్, కురాము వెంకటయ్య, యాట మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మామిడాలపల్లి విద్యార్థినికి ప్రణవ్ అభినందన.

- స్వయంగా ఇంటికి వెళ్లి అభినందించిన ప్రణవ్
- అధైర్యపడవద్దు అండగా ఉంటాం.విద్యార్థినికి ప్రణవ్ భరోసా.
- ప్రతిభ ఉన్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.
- రాష్ట్రంలో నలుగురు ఎంపిక కాగా హుజురాబాద్ వాసి ఉండడం గర్వకారణం.
- అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు సేవ చేయాలని పావనిని కోరిన ప్రణవ్.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధిస్తాడని దానికి నిదర్శనం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావణి అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ప్రతిభ ఉన్న విద్యార్థులను

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని,అమెరికాలో ఉన్నత చదువు చదవడానికి విద్యార్థినికి 55 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేద విద్యార్థుల పట్ల ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వారు అన్నారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ లో చదివి అమెరికాలో సీటు పొందిన విద్యార్థినికి మామిడాలపల్లిలోని నివాసానికి వెళ్లి అభినందించారు.అమెరికాలో ఉంటున్నానని అధైర్యపడవద్దని ఏదైనా సమస్య వస్తే నన్ను సంప్రదించాలని విద్యార్థినికి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తున్న సరస్వతీ పుత్రికకు అమెరికాలో ఉచితంగా మాస్టర్స్ చేసే అవకాశం వచ్చింది.ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ నుంచి అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) అభ్యసించడానికి నలుగురు విద్యార్థులను ఫెలోషిప్తో ఎంపిక చేయగా,అందులో కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తిచేసిన వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావని కూడా ఉన్నది.అమెరికాలోని అబరాన్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రెండేళ్లకు ప్రభుత్వం 55.50 లక్షలు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు ప్రకటించిన విషయం విధితమే కాగా అమెరికాలో ఉన్నద విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు తాను నేర్చుకున్న విద్యను ఇక్కడ రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో నలుగురు విద్యార్థులు ఎంపికగా అందులో హుజురాబాద్ వాసి ఉండడం గర్వకారణమని వారు అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన నాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల విద్యార్థిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత మేలుకో

# ఈ నిండు జీవితాన్ని ఆగం చేసుకోమాకు

## మధిర టౌన్ ఎస్ఐ. ఎన్ సంధ్య...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర టౌన్ లో గస్తీని ముమ్మరంగా పెట్రోలింగ్ చేస్తున్న టౌన్ ఎస్ఐ సంధ్య.

డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ తో చెక్ చేసి మందు తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవంటున్న ఎస్ఐ సంధ్య తాగి డ్రైవ్ చేస్తే మీ మీద ఆధారపడ్డ భార్య పిల్లలు మానసిక శోభకు గురవుతారని రాత్రి వేళల్లో సహితం లెక్కచేయకుండా ముమ్మరంగా తనిఖీలు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ప్రతి ఒక్కరికి కూడా కౌన్సిలింగ్ చేస్తూ ఒకపక్క ప్రాణాలకు హాని కలగకుండా పనిచేస్తున్న టౌన్ ఎస్ఐ.

మధిర పట్టణంలో టౌన్ ఎస్ఐ సంధ్య రిపోర్టు చేసిన దగ్గర నుండి కూడా ప్రతిరోజు మధిర టౌన్ లో నైట్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేస్తూ రాత్రిపూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ తో చెక్ చేసి మందు తాగి డ్రైవింగ్ చేస్తే ఒకవేళ ప్రమాదం జరిగి చనిపోతే వారి కుటుంబాలు చిందర వందర అవుతావని ఆలోచనతో వారిపై ఆధారపడ్డ తల్లిదండ్రులు, భార్య పిల్లలు మానసిక శోభకు గురవుతారనే ఆలోచనతో మధిర పట్టణంలో ప్రజలందరూ ప్రశాంతంగా పడుకున్న వేళల్లో కూడా ఒక ఆడపిల్ల అయి ఉండి అందరూ బాగుండాలని అనే ఆలోచనతో రాత్రి వేళల్లో కూడా గస్తీ తిరుగుతూ ఎందరో యూత్ పెడదోవన పడుతున్న ఈ రోజుల్లో వారందరిని సక్రమమైన మార్గంలో నడిపించాలనే ఆలోచనతో వారికి కౌన్సిలింగ్ చేస్తూ ఒక పక్కన వాళ్ళ ప్రాణాలకు హాని కలగకుండా చూస్తూ ప్రజల్లో నాలుకలాగా పనిచేస్తూ ముందుకు దూసుకుపోతున్న టౌన్ ఎస్ఐ సంధ్యా కు మధిర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## చౌటుప్పల్ నుండి సంగం వరకు డబల్ రోడ్డును నిర్మించాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా వాలిగొండ మండలం సంగం నుంచి చౌటుప్పల్ వరకు డబల్ రోడ్డు వెంటనే నిర్మించాలి సిపిఎం డిమాండ్. ( సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ,చింతల సుదర్శన్)చౌటుప్పల్ నుంచి సంగం వరకు హైవే రోడ్డు నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిధులను కేటాయించింది కానీ అసంతృప్తిగా పనులు చేసి 2 రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా పూర్తిగాని హైవే రోడ్డు. రోడ్డు ఇరువైపులా గుంతలు ఉండి పగలు రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతూ అవిటి వాళ్ళు అవుతున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదు హైవే రోడ్డు పనులు ఎక్కడిది అక్కడ అన్నట్టు పరిస్థితి ఉన్నది హైవే రోడ్డు కాంట్రాక్టర్లకు నిధులు దోచుకుంటున్నారు కానీ పనులు జరగట్లేదు వర్షాకాలం వస్తే ఈ రోడ్ల వల్ల రోజు ప్రమాదానికి గురవుతున్నారు తక్షణమే ఈ రోడ్డు పనులు స్టార్ట్ చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. చేయని యెడల చౌటుప్పల్, చిన్న కొండూర్, పెద్ద కొండూర్ , సంగం, ప్రజలందని కలుపుకొని ఉద్యమాల చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 567 జీవో తో 40 లక్షల 93 వేలమంది రైతులను ఆగంచేసిన కాంగ్రెస్



బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డాక్టర్ జాడి రామరాజు నేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి వెంకటాపురం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హమాలు చెయ్యలేక 567 జీవో తీసుకొచ్చి రైతులకు షరతులు విధించి 40 లక్షల 93 వేల చిన్నసన్నకారు రైతులను ఆగం చేశారాని అన్నారు తెలంగాణ రాష్ట్రము లో 1 కోటి 53 లక్షల ఎకరాల భూమి సాగుచేస్తున్న సన్న చిన్నకారు రైతులు 58 లక్షల 33వేలమంది వ్యవసాయ రైతులు ఉండగా 567జీవో తీసుకొచ్చి రైతులకు షరతులు విధించి తగ్గించి 17 లక్షల 40 వేల మంది రైతులకు రుణమాఫీ చేసి 40 లక్షల 93 వేలమంది రైతులకు రుణమాఫీ చేయకుండ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి స్థానిక ఎన్నికలలో రైతులే బుద్ధి చెప్పుతారని అన్నారు అదే విదంగా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను రైతులను మహిళా లకు హమాలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత మోసం చెయ్యడం ఏమిటని అన్నారు ఇప్పటికైనా 567 జీవో సవరించి రైతులకు షరతులు లేకుండా 40లక్షల 93వేల రైతులకు రుణమాఫీ చెయ్యాలని అన్నారు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పైనా తెలంగాణా రైతుల పక్షాన బీజేపీ పోరాడతాదాని అన్నారు

## శ్రీ కట్ట మైసమ్మ తల్లికి బోనం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- హయత్ నగర్ లోని శ్రీ కట్ట మైసమ్మ తల్లికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి బోనం సమర్పించారు.

## జర్నలిస్ట్ సందీప్ మృతి మీడియా రంగానికి తీరని లోటు



సందీప్ సతీమణికి 65 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేసిన జర్నలిస్టులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నాంపల్లి సందీప్ మృతి మీడియా రంగానికి తీరని లోటు అని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వజ్జె వీరయ్య, ఐయితబోయిన రాంబాబు గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాపోలు గుడి వద్ద సందీప్ నివాసానికి వెళ్లి ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను ఆయన సతీమణికి అందజేసి నివాళులర్పించి మాట్లాడారు.అతి చిన్న వయసులోనే నాంపల్లి సందీప్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, ఇటీవల జర్నలిస్టు మిత్రుడు రమణ చనిపోతే ఆయన కుటుంబానికి జర్నలిస్టు మిత్రులు యూనియన్లకు అతీతంగా లక్ష రూపాయలు అందజేశామని, అదేవిధంగా సందీప్ కుటుంబానికి కూడా 65 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశామని అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఏ జర్నలిస్ట్ మిత్రులకు ఆపద వస్తే ముందుండి ధైర్యంగా ఆదుకుంటామని తెలిపారు. జర్నలిస్టులకు ఆపద వచ్చినప్పుడు జర్నలిస్ట్ కుటుంబాలకు ఇతరులు కూడా సహకరించడం హర్షనీయమని అన్నారు. సందీప్ కుటుంబానికి ఆయన పిల్లలకు మీడియా అకాడమీ నుంచి వచ్చే బెనిఫిట్స్ ను వచ్చే విధంగా కృషి చేస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జానయ్య, ఊట్కూరు రవీందర్,బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, ఎరుకలి సైదులు గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్, గుడిపూరి రామకృష్ణ గౌడ్, వేల్పుల ప్రవీణ్, తండ నాగేందర్ గౌడ్, బచ్చు పురుషోత్తం,నాయిని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలలో ట్రినీటి విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, లతా రాజా ఫౌండేషన్ సంయుక్తంగా జూలై 14న నిర్వహించిన" స్థిర చిత్ర పెయింటింగ్ పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సబ్ జూనియర్ సీనియర్ కేటగిరీలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో చౌటుప్పల్ ట్రినిటీ హైస్కూల్ నుంచి పల్లపు రష్మిక (3వ తరగతి) ప్రోత్సాహక బహుమతి, జూనియర్ కేటగిరీలో పందిరి శ్వేత (5వ తరగతి) ప్రతిభ కనబరిచి, బహుమతులకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ లోని మహేంద్ర హిల్స్ నందలి మహాబోధి బుద్ధ విహార్ లో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఆంజనేయ రెడ్డి, బౌద్ధ గురువు లతా రాజా ఫౌండేషన్ నిర్వాకులు కేకే రాజా, డాక్టర్ దేవరపల్లి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ బహుమతులు సబ్ జూనియర్ కేటగిరి, సీనియర్ కేటగిరీగా విభజించి 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. సబ్ జూనియర్ కేటగిరీలో చిత్రలేఖన న్యాయ నిర్నేతలుగా అరుణ్ కుమార్, రత్నం, ఎల్. రవికాంత్, సుధాకర్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల, డైరెక్టర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, స్కూల్ తరపున అధిక సంఖ్య లో విద్యార్థులను చిత్రలేఖన పోటీలకు పంపినందుకు కెవిబి కృష్ణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలకు నగరంలోని 50స్కూల్స్ నుంచి 1,200మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులతో పాటు స్కూలుకు కూడా అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. చిత్రలేఖనంలో పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్థులు పల్లపు రష్మిక, పందిరి శ్వేత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చీర్ల పాండు సాగర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి




గోపాల్ పేట్:- తెలంగాణలో జరుగుతున్నటువంటి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రస్తుత వనపర్తి జిల్లా ఆర్టిఐ చైర్మన్ నామినేషన్ వేశారు ఆయన మాట్లాడుతూ పెద్దల ఆదేశానుసారం పోటీ నుండి తప్పుకుంటున్నట్లు తెలిపారు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి బలపరిచినటువంటి అభ్యర్థి చీర్లా పాండు సాగర్ ను మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## వలిగొండలో గుట్కా ప్యాకెట్లు పట్టుకున్న పోలీసులు

వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి



అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న దుకాణం పై దాడి చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఘటన వలిగొండ పట్టణ కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ పట్టణ కేంద్రంలో విశ్వసనీయ సమాచారం మేరకు బస్టాండ్ ఆవరణలో గులాం సైదాని అనే వ్యక్తి గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నాడు అనే సమాచారంతో అక్కడికి పోలీసులు వెళ్లి చూడగా భారీ మొత్తంలో గుట్కాప్యాకెట్లు లభ్యమయ్యాయి. అదుపులోకి తీసుకొని అతన్ని విచారించగా అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయించి ఆదాయాన్ని ఆశిస్తున్నట్లు తెలిపారు. నిందితుడి వివరాలు నమోదు చేసుకుని కేసు పై దర్యాప్తు జరుపుతున్నట్లు వలిగొండ ఎస్సై డి. మహేందర్ తెలిపారు

## పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మన ప్రతీ కష్టంలో సుఖంలో జీవితాంతం మన వెన్నంటి ఉండి ప్రతీ క్షణాన్ని తీయని వెన్నెలలా మారుస్తూ మన తోడు ఉండే బంధం స్నేహం ఒక్కటే.అటువంటి బంధానికి గొప్ప పండగ స్నేహితుల దినోత్సవం.భారత దేశంలో ప్రతీ సంవత్సరం ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ.జీవితంలో ప్రతీ రోజును ఆనందంగా ఉంచే మిత్రులతో రాయికల్ పట్టణంలోని కేశవనగర్ పద్మశాలి యువజన సంఘం సభ్యులు ఆనందంగా ఆత్మీయంగా కలుసుకొని స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకొన్నారు. స్నేహితులు అంటే కేవలం ఒక్క పాఠశాలలో చదివేవారు మాత్రమే కాదు ఆపదలో, సంతోషంలో వెన్నటి ఉండి మనకు తోడునీడగా ఉండే ప్రతీ ఒక్కరూ మన స్నేహితులే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘ అధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు బొమ్మ కంటి నాగరాజు , ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, సంఘ సభ్యులు మామిడాల రాజశేఖర్, రంజిత్, రమేష్, చిలివేరి శ్రీనాథ్, అను మల్ల వెంకటేష్, సాయి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 1992 93 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా జరిగినది 32 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో మిత్రులంతా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు యోగక్షేమాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆనాటి సంగతులను నెమరు వేసుకున్నారు ముందుగా పాఠాలు చెప్పిన గురువులు వాకిటి ప్రతాపరెడ్డి పంతంగి రంగారావు ప్రసాదరావు పాండురంగ విఠల్ ధనుంజయ గొడుగు ఉషయ్య లపై విద్యార్థులంతా పూలు చల్లుకుంటూ వేదికపైకి స్వాగతం పలికారు పూలమాలలు సాలువాలతో ఘనంగా సన్మానించారు చనిపోయిన సహచర మిత్రులు ఉపాధ్యాయులకు నివాళులర్పించారు విద్యార్థులుగా మారిన స్నేహితులు సాయంత్రం వరకు ఆటపాటలతో సందడి చేశారు అదేవిధంగా సమ్మేళనాన్ని అత్యంత ఘనంగా చేపట్టిన నిర్వాహ సభ్యులను సైతం సత్కరించారు

## జంతువుల,పర్యావరణ పరిరక్షణ పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 04:-



చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పాములపై అవగాహన కల్పించిన కృష్ణ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తున్నందున కృష్ణా నది తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ అదేవిధంగా ఎక్కువగా ఎగువ ప్రాంతం నుంచి మొసలీలు పాములు గ్రామాల్లోకి వచ్చే అవకాశం ఉందని నాది సమీపంలో ఉండే గ్రామాల ప్రజలకు ప్రమాదం ఎక్కువగా ఉందని గ్రామాలలో ఉండే రైతులు, వ్యవసాయ కూలీలు మచ్చ కారులు నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు ఎవరికైనా ప్రమాదవశాత్తు పాములు కరిస్తే నాటువైద్యానికి వెళ్లకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఈ వర్షాకాలంలో చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కృష్ణ సాగర్ తెలిపారు. పెబ్బేర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాణి మాట్లాడుతూ మొసలిలు, కొండచిలువలు, పాములు ,జింకలు మొదలైన అడవి వన్యప్రాణులకు హాని తలపెట్ట రాదని ఒకవేళ ఎవరైనా అలా చేస్తే వారిపైన చట్టపరమైన శిక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు కుమార్,గోపాల్,లోకేష్,దేవేందర్,నవీన్,ముదిరాజ్ అవినాష్,గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సోమవారం 5/8/2024 నాడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో జరిగే వివిధ కార్యక్రమంలో పాల్గొంటారుఉదయం 11:00గంటలకు చౌటుప్పల్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయకానిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:00 గంటలకు అర్ అండ్ బి నిధులతో చౌటుప్పల్ పట్నంలో ని వలిగొండ రోడ్డును రెండువరసాల రోడ్డుగా మార్చుటకు శంకుస్థాపన. మధ్యాహ్నం 12:30 గంటలకు "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ కస్తూరిబా గాంధీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 01:00 గంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న అమృత్ పథకంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 21కోట్ల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంకులు,పైపు లైను నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 02:00 గంటలకు"స్వచ్ఛదనం-పచ్చదనం"కార్యక్రమంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ప్రాంగణం లో మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 03:00 గంటలకు మునుగోడు మండల కేంద్రంలో అర్ అండ్ బి నిధులతో నిర్మించే చౌటుప్పల్ టు నల్గొండ మరియు మునుగోడు టు చండూర్ రోడ్డులకు శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 03:30 గంటలకు మునుగోడు మండల కేంద్రంలో 33/11 సబ్-స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారు.సాయంత్రం 04:00 గంటలకు "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని మురికి కాల్వలను సందర్శించి వాటి పరిశుభ్రతకు కావలసిన అంశాలపై సమీక్షా నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు నూతనంగా నిర్మించిన మునుగోడు మండలం జక్కలివారిగూడం గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారు

## మండలంలో అంబరాన్నంటిన స్నేహితుల దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లో గ్రామ గ్రామాన స్నేహితుల దినోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతి గ్రామంలో యువత వారి చిన్ననాటి స్నేహితులను కలిసి ఫ్రెండ్షిప్ బ్యాండ్ ను కట్టి, మిఠాయిలు తినిపించుకొని, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. లక్ష్మీనగరం గ్రామంలోని యువత ప్రధాన కూడలిలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మస్తాన్వలి, దల్లి హరిబాబు, పిలక వీర్రాజు, గుడ్ల రామకృష్ణ, వి సంతోష్, శ్రీకాకుళపు, నరసింహారావు, డింగి రాంబాబు, పిలక నరేంద్ర, శ్రీహరి, గిరిబాబు, అంజిరెడ్డి, కొత్తూరు ప్రవీణ్, కొండపల్లి నరేంద్ర, పొడకలపల్లి కరుణాకర్, సారిపల్లి శివ, కరేళ్ల బాలాజీ, గుడ్ల హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ కి స్వయం సహాయక సంఘుల రుణాలకు లింకు పెడుతున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్




ప్రజా గొంతుక/మర్రిగూడ: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మర్రిగూడ మండల పార్టీ సహాయ కార్యదర్శి బూడిద సురేష్ విలేకరుల సమావేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకం రైతులకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. రేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వర్తించే విధంగా ప్రభుత్వం రైతుల పక్షాన ఆలోచించాలని రైతులందరికీ తిరిగి బ్యాంకులు రుణాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నటువంటి తరుణంలో మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామ పరిధిలో ఉన్నటువంటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతుల పక్షాన నిలబడకుండా రైతులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి మాఫీని వర్తింపజేయకుండా తిరిగి వాళ్లకు రుణమిచ్చే సందర్భంలో మహిళా రైతులను బ్యాంకు మేనేజర్ గారు మహిళలు డ్వాక్రా గ్రూపుల్లో మీరు రుణాలు పొందారాని ఆ రుణాలను మీరు తక్షణం చెల్లిస్తేనే మీకు పంట రుణం అందే విధంగా చూస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులకు ఎలాంటి ఇతర అప్పుల తో( రుణాలతో) సంబంధం లేకుండా బ్యాంకులు రుణాలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రభుత్వం చేసినటువంటి రుణమాఫీని సక్రమంగా అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు సహకరించాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శివన్నగూడ బ్రాంచ్ ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ ని ఘనంగా సన్మానించిన క్రైస్ట్ చర్చి సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సూర్యపేట అంజన్నపురి కాలనీ క్రైస్ట్ చర్చ్ లో సూర్యాపేట జిల్లాకి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా ఎన్నికైన బ్రదర్ మీసాల గోవర్ధన్ ని తన సతీమణి సంధ్యారాణిని ఘనంగా సన్మానించిన స్థానిక సంఘం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ అంచెలంచెలుగా క్రైస్తవ నాయకత్వంలో ఎదుగుతూ జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావటం అది మాకు ఎంతో గర్వకారణం అన్నారు. క్రీస్తు సారూప్యాన్ని క్రీస్తు ప్రేమనే అనేకులకు కనపరుస్తూ నిరంతరం క్రైస్తవ సమాజం కోసం క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం పని చేస్తూ అనేకులకు మాదిరికరంగా ఉంటున్నా మా సంఘ నాయకులకి దేవుడు ఇంకా తోడుగా ఉండి బహు బలంగా నడిపిస్తాడని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ దేవుని బిడ్డల్లో ఉన్న ప్రేమ అది ఎంతో విలువైనదని ప్రతిరోజు అనేక ప్రాంతాల్లో నుండి వచ్చి సన్మానం ద్వారా వారి ప్రేమని పంచుకుంటున్నారని వారు అన్నారు ఇలాంటి బాధ్యతను అప్పగించిన నా తండ్రి అయిన ఆ దేవాది దేవునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు ఈరోజు మమ్ములను ప్రేమతో సన్మానించిన క్రైస్ట్ చర్చి సంఘ బిడ్డలందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల పక్షంగా సంఘాల పక్షంగా నిలబడతానని ఎంత కష్టమైనా భరించి క్రైస్తవులకు అండగా తోడుగా ఉంటాననిఅన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్లేటి హరీష్, రెడపంగ సైదులు, కండెల్లి నాని, బాబు రమేష్, ముక్కెర్ల శ్రీధర్, పోలీస్ ఎంకన్న, కొరినేలి పల్లెటి దుర్గ, మురళి శేఖర్, తనై తేజ ప్రసన్న, మిరియమ్మ, స్వప్న, శిల్ప, హేమలత, ఉమా, లక్ష్మమ్మ, కోటేశ్వరి, అనూష, నవిత, అనిత, సౌజన్య, అరుణ, మీసాల హెద్న, ఏంజెలినా, ప్రజ్వలిన, స్వాతి కీర్తన, అన్విత్, స్టీవెన్సన్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

## రైతుబిడ్డ కొడుకు నీట్లో ప్రతిభ 569 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1862 వ ర్యాంక్

ప్రజా గొంతుక న్యూస్



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామ పరిధిలోని ఎడ్లరేగడితాండ గ్రామ పంచాయతీకి చెందిన నిరుపేద రైతు కుటుంబానికి చెందిన పడ్వాల్ బాల్సింగ్ కుమారుడు పడ్వాల్ జీవన్ సింగ్ ఇటీవల వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 569 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1862వ ర్యాంకు ను సాధించారు. జీవన్ సింగ్ నీట్ లో మంచి ర్యాంక్ సాధించడం పట్లా వారి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. వారితో పాటు ఎడ్ల రెగడి తాండ గ్రామ వాసులు,ఉపాధ్యాయులు అభినందించారు.

## లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో




చార్లెట్ హెూంలో అనాథ పిల్లలతో కలిసి స్నేహితుల దినోత్సవం జరుపుకున్న చల్లా లక్ష్మీకాంత్ ఆశ్రమానికి 50 కిలోల బియ్యం విరాళంగా అందజేసిన చల్లా లక్ష్మీకాంత్

చల్లా. లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయ%శీ% అని కొనియాడిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరూ స్నేహభావం పెంపొందించుకుని కలిసిమెలిసి వుండాలని, ప్రేమను, ఆప్యాయతను పంచాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మీకాంత్ అన్నారు. ఆదివారం నాడు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఇతర సభ్యులతో కలిసి దురాజ్ పల్లి సమీపంలోని రాంకోటి తండాలో గల చార్లెట్ హెూం అనాథ పిల్లల ఆశ్రమంలో అనాథ పిల్లలతో కలిసి స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ ఆశ్రమానికి 50 కిలోల బియ్యం బ్యాగులను విరాళంగా అందజేశారు. అక్కడ వుండే విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, ఫ్రెండ్ షిప్ బ్యాండ్ లు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ చార్లెట్ హెూం అనాథ ఆశ్రమాన్ని డేవిడ్ రాజు ఎంతో శ్రమ పడి నడిపిస్తున్నారని, ఇందులో వుంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. తనకు చార్లెట్ హెూంతో పది సంవత్సరాల అనుబంధం వుందని, తనకు చేతనైన సహాయం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్స్ ఐ హాస్పిటల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్ర ప్రసాద్ , ప్రముఖ న్యాయవాది, పబ్లిక్ క్లబ్ ఇసి పోలెబోయిన నర్సయ్య యాదవ్, మిట్టపల్లి రమేష్, మల్లు వెంకట్రామి రెడ్డి, సోమిరెడ్డి ఆశ్రమ నిర్వాహకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో అంబరాన్నంటిన స్నేహితుల దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లో గ్రామ గ్రామాన స్నేహితుల దినోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతి గ్రామంలో యువత వారి చిన్ననాటి స్నేహితులను కలిసి ఫ్రెండ్షిప్ బ్యాండ్ ను కట్టి, మిఠాయిలు తినిపించుకొని, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. లక్ష్మీనగరం గ్రామంలోని యువత ప్రధాన కూడలిలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మస్తాన్వలి, దల్లి హరిబాబు, పిలక వీర్రాజు, గుడ్ల రామకృష్ణ, వి సంతోష్, శ్రీకాకుళపు, నరసింహారావు, డింగి రాంబాబు, పిలక నరేంద్ర, శ్రీహరి, గిరిబాబు, అంజిరెడ్డి, కొత్తూరు ప్రవీణ్, కొండపల్లి నరేంద్ర, పొడకలపల్లి కరుణాకర్, సారిపల్లి శివ, కరేళ్ల బాలాజీ, గుడ్ల హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమావాస్య సందర్భంగా ఝర సంఘం శ్రీ.కేతకి సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి ఆ పరమేశ్వరుడిని దర్శించుకున్న



గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మెన్ గుబ్బపు మచ్చేందర్ గారు.

ప్రజా గొంతుక న్యూస్

వారితో పాటుగా తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,%ూవీజ% మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నెమ్లిమెట్ సర్పంచ్ రెడ్డి, నారాయణఖేడ్ మండల %దీ=ూ% పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రరాం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,రాపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ %దీబీూ% నాయకులు శ్రావణ్, కంగ్టి మండల జడ్పిటిసి ఆంజనేయులు గారు సోదరులు దత్తు సేట్,నాయకులు గోవింద్ యాదవ్,హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,నర్సింలు,చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తాం: రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యురాలు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.





ములుగు ఆగస్టు 4:ములుగు జిల్లాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి సహకారం తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం వేంకటపూర్ మండలం లోని నంది పహాడ్ కోయ (షెడ్యూల్డ్ తెగలు) లో నిర్మాన్ సంస్థ, ఆడమా మద్దతు ద్వారా, గ్రామ దత్తత, అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు (2o2),కమ్యూనిటీ షెడ్, స్ట్రీట్ లైట్స్ (10) జంతు నీటి ట్యాంకులు (2) గృహాల కోసం లైటింగ్ (20) రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఓఎస్ డి మహేష్ బాబా సాహెబ్ గీతే లతొ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్ర మాలు నిర్వహించడంలో దాతల సహకారం ఎంతో గొప్పదని, ఏజెన్సీ ప్రాంతాలలో పలు స్వచ్ఛంద సంస్థల వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఎన్నటికీ మర్చిపోలేని, తాను గతంలో కరోనా వచ్చిన సమయంలో చేసిన సహాయం చిన్నదని స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలు గొప్పవన్ని కొనియాడారు. కొద్దిరోజుల క్రితం తక్కలపాడు గ్రామంలో ఒక బాలిక గ్రామంలో పాఠశాల నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేయడంతో తాను జిల్లా అధికారుల ఆదేశించి వెంటనే పాఠశాల నిర్మాణం చేయాలని కోరగా కలెక్టర్, ఎస్పీ స్పందించి పక్షం రోజులలో పాఠశాల నిర్మాణం చేయడంతో దానిని ప్రారంభించడం జరిగిందని, ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు సహకరించిన విషయాన్ని ఎన్నటికీ మర్చిపో లేమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మరుగుదొడ్ల వాడకం, మంచినీటి వాడకం, కార్య క్రమాలపై అవగాహన కల్పించడానికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, దీనిపై త్వరలోనే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తా మని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఐక్యతతో అభివృద్ధి సాధించుకోవాలని, ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని, అన్ని గ్రామాలను మాడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ద డానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరుగు తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను అనేక రాష్ట్రాల్లో ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వ హించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లోని గిరిజన గిరిజ నేతర ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. మాటలతో కాకుండా చేతులతో అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వ ఆదేశాలు, మంత్రిగారి సూచనతో ముదుకుపోతు న్నామని అన్నారు. జిల్లా నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క సూచించిన సలహాలు, తూచా తప్పకుండా పాటించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల వారు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎల్లవేళల తమ సహకారం ఉంటుందని, గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



వనపర్తి : ప్రజా గొంతుక

ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టి తమ స్నేహాన్ని చాటుకొని ప్రపంచంలో స్నేహబంధం అనేది గొప్పదని స్వీట్లు పంచుకున్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ తరఫున జిల్లా ప్రజలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, సలహాదారులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి. రవిప్రసాద్, కే ఆంజనేయులు,కే హుస్సేన్, కార్యదర్శులు కే శేఖర్, సంతోష్ యాదవ్, బుద్ధారం రవి కుమార్ మరియు గంధం రవికుమార్, బాలరాజు ,సురేష్ ,బంకల రవీందర్, సుగుర్ రమేష్, మహమ్మద్ జియా తదితరులు పాల్గొని జిల్లా ప్రజలకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ సెంటర్ నందు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి కి పాలాభిషేకం.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మధిర నియోజకవర్గ మాదిగ పెద్దలు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఫోటోకి పాలాభిషేకం చేశారు. ముందుగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞతలు తెలుపుతూ మరియు కృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ "ఎ బి సి డి" వర్గీకరణ అని వారు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు టీఆర్ఎస్ పార్టీ నాయకులు మొండితోక జయాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్లపాటి నగేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్, టిఆర్ఎస్ నాయకులు కోట లోకేష్, కాంగ్రెస్ నాయకులు బొబ్బిల్లపాటి బాబురావు, టిఆర్ఎస్ నాయకులు గద్దల శ్రీనివాస్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్ల రత్నబాబు ఎంఎస్ఎఫ్ నాయకులు శ్యామ్ ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మేకల వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ సముదాయాన్ని పరిశీలించిన ప్రణవ్.

పాత కూరగాయల మార్కెట్ సముదాయాన్ని నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:






ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కోరపల్లి రోడ్డులో గల పాత కూరగాయల మార్కెట్ సముదాయాన్ని నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ సందర్శించారు. గతంలో ఇక్కడ నిర్వహించిన కూరగాయల మార్కెట్ సముదాయాన్ని గత ప్రభుత్వ హయాంలో ఇప్పుడు ఉన్న మున్సిపల్ పాలకవర్గం అర్ధరాత్రి తొలగించిన విషయం విధితమే. ఇక్కడ గతంలో కూరగాయల వ్యాపారం చేసుకునే వ్యాపారులు ఈ మార్కెట్ కూల్చివేయడంతో తమకు ఉపాధి పోయిందని కొత్తగా ఏర్పాటు చేసిన రైతు బజార్లో దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే వ్యాపారం దెబ్బతింటుందని వారు గతంలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ ను కలిసి తమ బాధను తెలుపగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పాత స్థానంలోనే మార్కెట్ సముదాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ పాలకవర్గం ఆ స్థలాన్ని రెండు రోజుల క్రితం చదును చేయగా ఆదివారం నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబుకు కూరగాయల వ్యాపారులు స్వాగతం పలికి తమ సమస్యను తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మీ బాధలను అర్థం చేసుకొని మీకు ఇక్కడ వ్యాపారం చేసుకునేందుకు మళ్లీ కూరగాయల సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నారని త్వరలోనే మీకు మళ్లీ ఇక్కడ వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు సాయిని రవి, పొన్నగంటి మల్లయ్య, గూడెం సారంగపాణి, దేశిని కోటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు రావికంటి రాజకుమార్, దిడ్డి రాము, శ్రీపతి నరేష్ గౌడ్, బొంగోని వీరన్న, గౌడ్ ఎలగందుల శ్రీహరి పిట్టల రమేష్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలి రామారావు, పూదరి శివ, గడ్డం దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం



ఆపదలో నేనున్నానంటూ వెన్నంటే నిలిచేవాడు

కష్టం వస్తే భుజం తట్టి ధైర్యం చెప్పేవాడు,కుల,మత భేదం పట్టించుకోని వాడు నిజమైన స్నేహితులుగిరిజన యువజన సంఘం యూత్ అధ్యక్షులు విశ్లావత్ మోహన్‌కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బజ్యా నాయక్ తాండలో గిరిజన యువజన సంఘం యూత్ ప్రెసిడెంట్ విశ్లావత్ మోహన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం వేడుకలు చిన్ననాటి బాల్య మిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రతీ కష్టంలో సుఖంలో జీవితాంతం మన వెన్నంటి ఉండి ప్రతీ క్షణాన్ని తీయని వెన్నెలలా మారుస్తూ మన తోడు ఉండే బంధం స్నేహం ఒక్కటేనని అన్నారు. ముఖ్యంగా ఆపదలో నేనున్నానంటూ వెన్నంటే నిలిచేవాడు,కష్టం వస్తే భుజం తట్టి ధైర్యం చెప్పేవాడు,కుల,మత భేదం పట్టించుకోని వాడు,అందరూ వదిలేసిన నేనున్నానంటూ తోడుగా ఉండేవాడు స్నేహితుడు మాత్రమేనని అటువంటి బంధానికి గొప్ప పండగ స్నేహితుల దినోత్సవం అని కొనియాడారు. భారత దేశంలో ప్రతీ సంవత్సరం ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. జీవితంలో ప్రతీ రోజును ఆనందంగా ఉంచే మిత్రులతో బజ్యా నాయక్ తాండలో గిరిజన యువజన సంఘం సభ్యులతో కలిసి ఆనందంగా ఆత్మీయంగా కలుసుకొని స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వాంగా ఉందని పేర్కొన్నారు. చిన్ననాటి స్నేహితులు అంటే కేవలం ఒక్క పాఠశాలలో చదివేవారు మాత్రమే కాదు ఆపదలో, సంతోషంలో వెన్నటి ఉండి మనకు తోడునీడగా ఉండే ప్రతీ ఒక్కరూ మన స్నేహితులేనని ఘంటాపదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం యూత్ కార్యదర్శి రమేష్ ,లాలు,రమేష్ హనుమంతు,వెంకట్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం చేసినా కర్రోళ్ళ భాస్కర్



గోపాల్ పేట:- మండల కేంద్రంలో రాంనగర్ కాలనీ చెందినా బోడోల్ల రమేష్ కూతురు వర్షిత (8) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మరణించింది ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం మృతురాలి తండ్రి రమేష్ కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# "పుట్టినరోజు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే"

-మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న లియాన్ పాల్ ను ఆశీర్వదించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

వరంగల్, ఆగస్టు 04 (ప్రజా గొంతుక):



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈర్ల రాజేందర్ మనవడు లియాన్ పాల్ మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించి అనంతరం అదే కాలనీకి చెందిన అశోక చారి కాలు విరగడంతో అతనిని పరామర్శించి మనోధైర్యం కలిగించిన చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ది కీలకపాత్ర..

## సోషల్ మీడియా ద్వారా సెకండ్ లో సమాచారం తెలుస్తుంది

## ప్రతి పథకం, సంక్షేమం ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్/జనగామ**

జనగామ జిల్లా సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి ఆధ్వర్యంలో జరిగిన సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశానికి విచ్చేసిన డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ%ొ%నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో ప్రధాన అంశంగా మారింది.ఇది పరస్పర చర్య, సమాచార వ్యాప్తి మరియు నెట్వర్కింగ్ కోసం ఒక వేదికగా పనిచేస్తుంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు వివిధ ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం , యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సాప్ ముఖ్యంగా ఉపయోగిస్తున్నం. ?ఒక్కపుడు ప్రజలకు మనం చేస్తున్న కార్యక్రమం గురించి చెప్పాలి అంటే పత్రికల్లో ప్రచురిస్తే తెలిసేది, కానీ ఇప్పుడు ఉన్న మన డిజిటల్ కాలంలో సోషల్ మీడియా ద్వారా సెకండ్లలో సమాచారం చేరుతుంది.రాహుల్ గాంధీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్తకు చేరవేయాలి అంటే అది సోషల్ మీడియా తోనే అవుతుంది అందుకు మీ పాత్ర ముఖ్యమైనది.ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త పథకాలు, విధానాలు గురించి వివరిస్తూ, అందరికి అర్థమయ్యేలా ఉండాలి మీరు పెట్టే ప్రతి పోస్ట్.సోషల్ మీడియా లో ఎవరైనా తప్పుడు ప్రచారులు చేస్తే, వెతిరేక పోస్ట్ కి వెంటనే స్పందించి సరైన సమాధానం చెప్పాలి.గ్రామ, మండల, జిల్లా ప్రతి కన్వీనర్ సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలి, ప్రతి కార్యకర్తకు మన అభివృద్ధి పనులు అర్థం అయ్యేలా చేయాలి.ప్రతి సోషల్ మీడియా వారియర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ?గత పాలనకు మన కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడా వివరించాలి మనం చేస్తున్న కార్యక్రమాలు, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంపు, 500 రూపాలకే వంట గ్యాస్ ఇలా అమలు చేస్తున్న అన్ని గ్యారంటీలను వివరించాలి.మన కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి , సర్వల నరసింగరాజు,, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, డాక్టర్ రాజమౌళి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చి రెడ్డి , ఆలేటి సిద్దీరాములు, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి , బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి , నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ , తరిగొప్పుల మండల అధ్యక్షులు, వగలబోయిన యాదగిరి గౌడ్ , కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత- వెంకట చారీ, వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, జక్కిడి సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్,లింగాలఘణపురం మండల అధ్యక్షులు కొల్లూరి శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, కౌన్సిలర్లు: గాదెపాక రామచంద్రం, బోట్ల శ్రీను, చెంచరపు కర్ణాకర్ రెడ్డి, మోటే శ్రీనివాస్, ఉదయ్,యూత్ కాంగ్రెసు రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణన్, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్, వేముల వెంకట్, మాజీ ఎంపిటిసిలు అల్వాల ఎల్లయ్య, రమేష్, మౌనిక యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్లు పిట్టల సతీష్,యాసారపు పరశురాములు, నాంపల్లి అశోక్ సలీంమాలిక్,రాజకుమార్,ఆరిఫ్,ప్రవీణ్,రాజేందర్,సుమన్, అంద నాని రమేష్, రాకేష్, బాలరాజు, మహేష్ ముదిరాజ్, కొయ్యాడ రాజు బుర్ర రాజు, జిల్లా సందీప్, జంగిటీ నరేష్,బక్క ప్రవర్ధన్, చిర్ర సాయి,గ్రామ, మండల, జిల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అధ్వాన్నంగా “అంతర్గత రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలు”

## -1వ డివిజన్ కాలనీల లోని సమస్యలు అధికారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేస్తాం

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

వరంగల్, ఆగస్టు 04 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పర్యటించి గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో స్మశాన వాటిక మరియు అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా మారి ప్రజలు నడుచుకుంటూ.. వెళ్లే పరిస్థితి లేదని గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి చేపిస్తానని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్, గడ్డం శివరాం ప్రసాద్ మరియు మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీల అధ్యక్షులు కాలనీల కమిటీ సభ్యులు కాలనీల ప్రజానీకం తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# గుండ్ల సింగారం లో నూతన “వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ”

-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మరియు

-తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొమ్మటి సాంబయ్య లను మర్యాదపూర్వకంగా కలిసిన

-వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు

-గుండ్ల సింగారం వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర సుమన్



వరంగల్, ఆగస్టు 04 (ప్రజా గొంతుక):

హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గుండ్ల సింగారం వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర సుమన్ అధ్యక్షతన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొమ్మటి సాంబయ్య లను వారి వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసినరాష్ట్ర వడ్డెర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఎమ్మెల్యే నాగరాజు ను మరియు దొమ్మటి సాంబయ్య లకు పుష్పగుచ్చాలిచ్చి శాలువాలతో సన్మానించిన అనంతరం రాష్ట్ర వడ్డెర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజవర్గ పరిధిలోని గుండ్ల సింగారం, ఇందిరమ్మ కాలనీ, గణేష్ నగర్ లలో సుమారు 440 పైపెచ్చు వడ్డెర కుటుంబాలు నివాసం ఉంటున్నారు. ప్రతీ నెల మొదటి వారంలో రోడ్లపై మరియు చెట్ల కింద కుల సంఘం చిట్టి 1000 మందితో నిర్వహించడం జరుగుతుందని, సంఘం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో వర్షాకాలం అనేక సందర్భాల్లో ఇబ్బందులకు గురవుతున్నామని, వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కు భూమి కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను విన్నవించుకోవడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ లను నిర్మించుకొనుటకు త్వరలోనే భూమి కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్వహిస్తామని వడ్డెర కమ్యూనిటీ పెద్దలకు మరియు సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు గండికోట సంపత్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్, పట్టణ నాయకుడు గండికోట బాబు, వడ్డెర కుల సంఘం నాయకులు వల్లెపు జంపయ్య, బొంత ప్రభాకర్, బొంత సుధాకర్, ఆలకుంట లక్ష్మణ్, ఆలకుంట రాజేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తాం..

## -కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం

## -రాష్ట్ర ముఖ్యమంత్రి చే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు

## -నగర మేయర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, డీఎఫ్ఓ తో మరియు సంబంధిత శాఖల అధికారులతో ఖిలా వరంగల్ ప్రాంతాన్ని పరిశీలించిన

## -రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్, ఆగస్టు 04 (ప్రజా గొంతుక):

ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని, అందుకు ప్రణాళికలు రచించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.కొండ సురేఖ ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాక్డే జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్లోని రాతి కోట ఉత్తర ద్వారం, ఏకాశిల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి, అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు. వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతిక పరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగర్తల చెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు. ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ను మంత్రి సూచించారు. పురాతన కట్టడాలు చెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకను మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ.. ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు. ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని, అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా.. అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ.. కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వన మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు.అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా.. పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, స్థానిక 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విశ్వఖర్మ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు పూసాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్, ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైతాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక:

## - గ్రామ శాఖ అధ్యక్షునిగా ముద్దం చింటూ యాదవ్

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**



చౌటుప్పల్ మండలం ఖైతాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా ముద్దం చింటూ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా తగరం జగన్, గోపి మురళి, ప్రధాన కార్యదర్శిగా తగరం మధు, కోశాధికారిగా పక్కీరు రంగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నరహరి, పాపయ్య, స్వామి, గోపి వెంకటస్వామి, సోని, గోపి శ్రీశైలం, ముద్దం మహిపాల్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ముద్దం చింటూ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.